క్లుప్తంగా

డిసెంబర్ 9న మెగా లోక్ అదాలత్



న్యాయవాదులతో సమావేశమైన జడ్జి వాణి

శృంగవరపుకోట: డిసెంబర్ 9న నిర్వహించనున్న మెగాలోక్ అదాలత్‌ను న్యాయవాదులు అంతా విజయవంతం చేయాలని స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎస్.వాణి కోరారు. దివంగత సీనియర్ న్యాయవాది ఎస్.సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ప్రవీణ్ రూ.10వేలతో కొనుగోలు చేసిన కుర్చీలను న్యాయమూర్తి వాణి చేతుల మీదుగా బార్ అసోసియేషన్‌కు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోషియేషన్ సెక్రటరీ డబ్ల్యూ.ఎస్.శర్మ, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు ,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల సందర్శన



విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న ఎంఈఓ-2 బాలభాస్కరరావు

వేపాడ: మండలంలోని జాకేరు ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈఓ-2 బాలభాస్కరావు బుధవారం సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రికార్డులు, ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్, విద్యార్థుల వర్క్ బుక్స్, మధ్యాహ్న భోజన వంటకాలను పరిశీలించారు. ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ లెసన్ ప్లాన్ అమలుతో పాటు చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, విద్యార్థులు విధిగా యూనిఫాం, టై, బెల్ట్ ధరించేలా చూడాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

ఆలయ నిర్మాణానికి రూ.50,116 విరాళం



ట్రస్టు బోర్డు సభ్యులకు నగదు అందజేస్తున్న దాత సత్యనారాయణ

చీపురుపల్లి: స్థానిక కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం సమీపంలో చేపడుతున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి పట్టణంలో ని వంగపల్లిపేటకు చెందిన సాయిదుర్గ బోర్‌వెల్స్ యజమాని మజ్జి సత్యనారాయణ, అనిత దంపతులు రూ.50,116 విరాళం అందజేశారు.అయ్యప్ప ఆలయ నిర్మాణ ప్రాంగణం వద్ద డబ్బులను ట్రస్టు బోర్డు సభ్యులకు బుధవారం వారు అందజేశారు. ట్రస్టు బోర్డు సభ్యులు అప్పికొండ ఆదిబాబు, గంట్యాడ విష్ణుమూర్తి, దాసరి రవి, ఎస్. వి.జి.శ్రీనివాసరావు, ఇప్పిలి తిరుమల తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహం



జామిలో ఆయిల్‌పామ్ మొక్కలను పరిశీలిస్తున్న హెచ్ఓ అనిత

జామి: ఆయిల్ పామ్ తోటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని ఉద్యాన వనశాఖ అధికారి అనిత తెలిపారు. జామిలో ఆయిల్‌పామ్ తోటల సాగును బుధవా రం ఆమె పరిశీలించారు. మండలంలో తొలిసారిగా జామిలో రైతులు 10 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును ప్రారంభించారని ఆమె చెప్పారు. మండలంలో నేలలు ఈ పంటసాగుకు అనుకూలమైనవిగా గుర్తించామన్నారు. ఈ పంట సాగు చేసే రైతులకు ప్రోత్సాహకంగా ప్రభుత్వం హెక్టార్‌కు రూ.22వేలు అందిస్తోందని, అలాగే మొక్కల పెంపకానికి అయ్యే ఖర్చుల నిమిత్తం సంవత్సరానికి రూ.5,200 అందిస్తున్నట్లు చెప్పారు. ఉద్యానవనశాఖ సిబ్బంది సతీష్, ఉష తదితరులు పాల్గొన్నారు.

3న ఎస్ఈఏఎస్ పరీక్ష

గజపతినగరం: విద్యార్థుల అభ్యసనా స్థాయిని తెలుసుకునేందుకు ఈనెల 3వ తేదీన మండలంలోని 20 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 3వ తరగతి, 6వ తరగతి, 9వ తరగతి విద్యార్థులకు ఎస్ఈఏఎస్ (స్టేట్ లెవెల్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే) పరీక్ష నిర్వహించనున్నట్లు ఎంఈఓ బి.సాయిచక్రధర్ తెలిపారు. సంబంధిత పరీక్ష పత్రాలు, ఓఎంఆర్ సీట్లను స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు బుధవారం ఆయన అందజేశారు. ఆంగ్లం ,గణితంపై ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ఎంఈఓ-2 విమలమ్మ, సీఆర్పీ రామసూరిరెడ్డి పాల్గొన్నారు.

సచివాలయాలు దేవాలయాలతో సమానం

- పేదల జీవనప్రమాణాలు పెంచేందుకు చర్యలు
- భూసమస్యల శాశ్వత పరిష్కారానికే సమగ్ర భూ రీసర్వే
- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బొత్స



సమావేశంలో మాట్లాడుతున్న విద్యాశాఖ మంత్రి బొత్స, వేదికపై జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, కలెక్టర్ నాగలక్ష్మి

గుర్ల: ప్రజాసమస్యలకు పరిష్కారం చూపిస్తూ, ప్రభుత్వ సేవలన్నీ ప్రజలకు గ్రామాల్లోనే అందిస్తున్న గ్రామ సచివాలయాలు దేవాలయాలతో సమానమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారా యణ అన్నారు. మండలంలోని గుజ్జంగివలసలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివా లయ భవనాన్ని, రూ.28 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి బొత్స మాట్లా డుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలందరికీ మంచి జరుగుతోందన్నారు. గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి న తర్వాత ప్రజలకు ప్రభుత్వ సేవల కోసం మండల, జిల్లాకేంద్రాలకు వెళ్లాల్సిన పని తప్పిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని, పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు,వారి ఆర్థికాభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జనవరి నెల నుంచి సామాజిక పింఛన్ నగదును రూ.3 వేలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజలందరినీ సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉంచడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వందేళ్ల క్రితం భూసర్వే జరి గిందని, తర్వాత ఏ ప్రభుత్వమూ చెపట్టలేదని, వందేళ్ల తర్వాత సీఎం జగన్‌మోహన్ రెడ్డి సమగ్ర భూరీసర్వే చేయిస్తున్నారన్నారు. రీసర్వే ద్వారా భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులు ఈఅవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. భూరీసర్వే పూర్తయిన తర్వాత ప్రతీ రైతుకు ఎల్‌పీఎం నంబర్ కేటాయిస్తామని తెలిపారు. ఒక్కసారి ఎల్‌పీఎం నంబర్ కేటా యించి ఆపత్రాలను రైతులకు అందించిన తర్వాత ఆ భూములపై ఎవరూ ఎలాంటి కేసు నమోదు చేయకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఒక్క హైకోర్టులో మాత్రమే కేసు విచారణ చేసేవిధంగా కొత్త చట్టం చేసి రాష్ట్రపతి ఆమోదం ముద్ర వేసేలా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం

రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో పేదలకు, పెత్తందారులు, దోపిడిదారుల మధ్య యుద్ధం జరగబోతోందని... పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న వైఎస్సార్‌సీపీ ప్రభు త్వానికి ప్రజలంతా మద్దతు తెలిపాలని మంత్రి బొత్స కోరారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కొంతమంది వ్యక్తులు ఏకవచనంతో పిలుస్తున్నారని, అటువంటి వారికి గ్రామాల్లో జరు గుతున్న అభివృద్ధి, పేదలకు అందుతున్న సంక్షేమ పథకా లు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ నాలుగున్నరేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో గుజ్జంగివలస గ్రామ సచివాలయ పరిధిలోని ప్రజల ఖాతాల్లో సంక్షేమ పథకాల రూపంలో రూ.12 కోట్ల న గదును జమ చేశామని చెప్పారు. 65 డ్వాక్రా సంఘాల్లోని సభ్యులకు రుణ మా ఫీకి సంబంధించి రూ.84 లక్షలు అందించాల్సి ఉండగా నాలుగేళ్లలో రూ. 63 లక్షలు మహిళల ఖాతాలో జమ చేశామని, మిగిలిన మొత్తాన్ని త్వరలో జమ చేస్తామని తెలిపారు. గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. మండలంలో ఎక్కువగా సోలార్ మోటార్లకు సంబంధించిన విద్యుత్ తీగల దొంగతనం జరుగుతున్నట్లు రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, రాత్రి వేళల్లో పోలీస్ కాపలా పెంచి దొంగలను పట్టుకొని కేసులు నమోదు చేయాలని డీఎస్పీని ఆదేశించారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ అవినీతికి తావులేకుండా పారదర్శక పాలన అందిస్తున్నామన్నారు. కలెక్టర్ నాగలక్ష్మి, ఎంపీపీ పొట్నూరు ప్రమీల, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు, డీఎల్‌డీఏ చైర్మన్ బెల్లాన బంగారునాయుడు, ఎంపీడీఓ కల్యాణి, తహసీల్దార్ పద్మావతి, సర్పంచ్ రెడ్డి పద్మావతి, ఎంపీటీసీ అట్టాడ సంధ్యారాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు జమ్ము స్వామినాయుడు, కెంగువ మధుసూదనరావు, రెడ్డి మురళి, అట్టాడ రామకృష్ణ, రెడ్డి అప్పలనర్సయ్య, అట్టాడ అప్పలరాజు పాల్గొన్నారు.

క్రీడా పరికరాలు, వంటపాత్రల పంపిణీ



చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి ఉన్నత పాఠశాలలో నిర్వాహకులకు వంటపాత్రలు అందజేస్తున్న నాయకులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఆటలు ఆడుకునేందుకు ప్రభుత్వం సమకూర్చిన స్పోర్ట్స్ కిట్లను ఆపాఠశాల హెచ్ ఎంకు, మధ్యాహ్న భోజనం వంటల కోసం సమకూర్చిన వంటపాత్రలను పథకం నిర్వాహకులకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం అందజే శారు. నాయకులు వలిరెడ్డి లక్ష్మణ్, పి.కుమార్, బమ్మిడి కార్తీక్, బాగు రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. అలాగే పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణకు వంట పాత్రల కొరత ఉందని, ప్రభుత్వం సమ స్యను గుర్తించి అన్నిపాఠశాలలకూ వంట పాత్రలను పంపిణీ చేసిందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దత్తిరాజేరు: పెదకాద ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వాహకులకు వంటపాత్రలు అందజేస్తున్న నాయకులు

విద్యారంగం అభివృద్ధికి కృషి

దత్తిరాజేరు: మండలంలోని పెదకాద ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్నభోజనం వంటల కోసం ప్రభుత్వం సమకూర్చిన పాత్రలను వంట నిర్వా హ కులకు ఎంపీటీసీ నాగిరెడ్డి సత్యం బుధవారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగం అభివృద్ధి, విద్యార్థుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. నాడు-నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చడంతో పాటు విద్యార్థులకు రోజుకో మెనూతో నాణ్యమైన భోజనం అందిస్తున్నారని తెలిపారు. ఉపసర్పంచ్ సామిరెడ్డి ఈశ్వరరావు, సచివాలయ కన్వీనర్ కుమార్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



కొత్తవలస: విశాఖ కేజీహెచ్‌లో డప్పు కళాకారుడు పెంటయ్యకు పింఛన్ అందజేస్తున్న చిన్నరావుపల్లి గ్రామ వలంటీర్ ప్రసాద్

కొత్తవలస: మండలంలోని కంటకాపల్లి సచివాలయం పరిధి చిన్నరావుపల్లి గ్రామానికి చెందిన డప్పు కళాకారుడు వి.పెంటయ్య అనారోగ్యంతో విశాఖపట్నంలోని కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. ఆయనకు నవంబర్ నెలకు సంబంధించి పింఛన్ డబ్బులు రూ, 2,750ను గ్రామ వలంటీర్ సింగంపల్లి ప్రసాద్ బుధవారం కేజీహెచ్‌కి వెళ్లి అందజేశారు. పెంటయ్య కు టుంబ సభ్యులు వలంటీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

తొలిరోజు 70 శాతం పంపిణీ

బొండపల్లి: నవంబర్ నెలకు సంబంధించిన సామాజిక పింఛన్ల పంపిణీ మండలంలో తొలిరోజే 70 శాతం పూర్తయింది. వలంటీర్లు బుధవారం ఉదయాన్నే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ డబ్బులు అందజేశారు. మండల వ్యాప్తంగా 8,111 మంది పింఛన్ లబ్ధిదారులు ఉండగా 5,594 మందికి పింఛన్ అందజేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



బొండపల్లి: ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

బొండపల్లి: మండలంలోని గొట్లాం ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల పీడీలు యు.సత్యానంద్, ఎల్.వి. రమణ బుధవారం తెలిపారు. కొత్తవలసలో ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి అండర్-14 బాలుర విభాగం వాలీబాల్ పోటీల్లో విద్యార్థి బెల్లాన యశ్వంత్, గజపతినగరంలో నిర్వ హించిన జిల్లాస్థాయి అండర్-14 బాలికల విభాగం బాల్ బాడ్మింటన్ పోటీల్లో మీసాల లిఖిత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. విద్యార్థులను హెచ్‌ఎం సీతారామమూర్తి, ఉపాధ్యాయులు అభినందించారు.

బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు పెదనడిపల్లి విద్యార్థులు



చీపురుపల్లిరూరల్: బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన పెదనడిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు

చీపురుపల్లిరూరల్: మండలంలోని పెదనడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అయిదుగురు రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారని హెచ్ ఎం ఎం.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. గతనెల 30న గజపతి నగరం బాలికల హైస్కూల్లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో అండర్-17 బాలికలు, బాలుర విభాగంలో ఎం.హరిణి, జి.భవాని, డి.జయరాం, అండర్-14 బాలుర విభాగంలో జి.హేమంత్, వై.చక్రి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరిని హెచ్‌ఎంతో పాటు పీడీ ఎం.రామారావు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

లక్కవరపుకోట: స్థానిక సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ జి.సురేష్‌బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని రూరల్ ఫీడర్‌లో మెయింటెనెన్స్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో మండలంలోని గొల్జాం, సీతారామపురం, కల్లాంపూడి గ్రామాలతో పాటు వేపాడ మండలంలోని పాటూరు, కొత్తబొద్దాం, ముకుందపురం, ఓబలయ్య పాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పారదర్శకంగా ఓటర్ల నమోదు



మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ సుదర్శన్‌దొర

శృంగవరపుకోట: ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించి, అర్హులందరినీ ఓటర్లుగా చేర్చాలని డిప్యూటీ కలెక్టర్ సుదర్శన్‌దొర అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్ ఓలు, బీఎల్ఏలతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాలకు ప్రతీ బీఎల్ఓ కచ్చితంగా హాజరు కావాలన్నారు. తహసీల్దార్ శ్రీనివాస రావు మాట్లాడుతూ మండల పరిధిలోని జూనియర్, డిగ్రీ కళాశాలల్లో 18 యేళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ ఓటు కల్పించేందుకు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ సహకారం తీసుకోవాలన్నారు. ఎన్నికల డీటీ నారాయణమ్మ పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం



చీపురుపల్లి: మాట్లాడుతున్న ఆదర్శ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రమేష్

చీపురుపల్లి: భాషా ప్రాతిపదికన ఏర్పడిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని స్థానిక ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రమేష్ చెప్పారు. ఆ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు. హిస్టరీ విభాగం అధ్యాపకురాలు కె.వెంకటమ్మ, అధ్యాపకులు గోవిందరావు, మల్లేశ్వరరావు, సుజాత, ఉషాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అమరజీవికి ఘన నివాళి



చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడిలో పొట్టి శ్రీరాముల విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): రాష్ట్ర అవతరణ దినోత్సవం నేపథ్యంలో గరివిడి ఆర్‌ఓబీ వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాముల విగ్రహానికి ఆర్య వైశ్య సంఘం, వాసవీక్లబ్ ఆచార్య ప్రతినిధులు బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములని అన్నారు. ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఎస్.వెంకటరాజు, జె.సత్యారావు,సూర్యారావు,శంకరరావు, వాసుదేవరావు,సత్యనారాయణ,రమణపాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా తక్షణ సహాయం అందజేత

- రైలు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు సహాయం



చీపురుపల్లి: సీతంనాయుడు కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



చీపురుపల్లిరూరల్(గరివిడి): గదబవలసలో రాము భార్య శారదకు నగదు అందజేస్తున్న నాయకులు,సచివాలయ సిబ్బంది



చీపురుపల్లిరూరల్(గరివిడి): కాపుశంబాంలో అప్పలనాయుడు భార్య అమ్మన్నకు నగదు అందజేస్తున్న నాయకులు,సచివాలయ సిబ్బంది

చీపురుపల్లి: ఇటీవల రైలు ప్రమాదంలో మృతి చెందిన చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలోని రెడ్డిపేటకు చెందిన రెడ్డి సీతంనాయుడు కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సహాయంగా మంజూరైన రూ.10 వేలును వైఎస్సార్‌సీ పీ మండల నాయకులు బుధవారం అందజేశారు. నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రమాదాల్లో కుటుంబ పెద్దదిక్కు కోల్పోయిన వారికి వైఎస్సార్ బీమా అండగా నిలు స్తోందన్నారు. బీమా పథకంలో భాగంగా మిగిలిన రూ.4.9 లక్షలు బాధిత కుటుంబ సభ్యుల ఖాతాలో జమవుతాయని చెప్పారు. ఇప్పటికే ప్రభు త్వం బాధితులకు రూ.10 లక్షలు అందించిందని తెలిపారు. ఎంపీటీసీ గిరిడ రాందా సు, కరణం ఆది తదితరులు పాల్గొన్నారు.

గరివిడి మండలంలో రెండు కుటుంబాలకు...

చీపురుపల్లిరూరల్(గరివిడి): రైలు ప్రమాద మృతుల కుటుంబాలకు గరివిడి మండల వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్సార్ బీమా తక్షణ సహాయం బుధవారం అందజేశారు. గదబవలసకి చెందిన మజ్జి రాము భార్య శారదకు, కాపు శంబాం గ్రామానికి చెందిన కరణం అప్పలనాయుడు భార్య అమ్మన్నకు రూ.10 వేలు చొప్పున అందజేశారు.మిగిలిన బీమా పరిహారం మొత్తం నామినీల ఖాతాలో జమకానుందని నాయకులు తెలిపారు.స్థానిక నాయకులు లెంక శ్రీరాములు,యల్లంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరిహారం..



యాతపాలెంలో నాగరాజు భార్య ఎల్లమ్మకి నగదు అందజేస్తున్న నాయకులు

జామి:భీమసింగి పంచాయతీ యాతపాలెం గ్రామానికి చెందిన చుక్క నాగరాజు అనారోగ్యంతో, అట్టాడ గ్రామానికి చెందిన అకిరి శ్రీను గుండె పోటుతో ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబాలకు వైఎస్సార్ బీమా తక్షణ సహాయంగా రూ.10 వేలు చొప్పున నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధుల బుధవారం అందజేశారు. సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రామారావు, సచివాలయ కన్వీనర్లు మజ్జి హరికృష్ణ, నాయకులు శింగారపు అప్పలరాజు, సురేష్, అట్టాడ సర్పంచ్ అమ్మన్నదొర పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను విస్మరించిన కేంద్రం



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్

గజపతినగరం: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాసమస్యలను విస్మరించిందని, దేశ ప్రజలకు ద్రోహం చేయడం తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్ ఆరోపించారు.మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వ ర్యంలో బుధవారం ప్రజారక్షణభేరి ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచి రోజుకు వేతనం రూ.600 అందించాలని డిమాండ్ చేశారు.గ్యాస్, డీజిల్, పెట్రోల్, విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఒడిశాతో పాటు విజయనగరం జిల్లా కంటకాపల్లి వద్ద రైల్వే ప్రమాదాలు జరిగాయని, తక్షణమే రైల్వే శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 15న సీపీఎం ఆధ్వర్యంలో ప్రజారక్షణభేరి కార్యక్రమంలో భాగంగా విజయవాడలో నిర్వహించనున్న బహిరంగ సభకు అంతా హాజరు కావాలని ప్రజలను కోరారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వర రావు, కె.సుబ్బారావమ్మ, రాష్ట్ర నాయకులు మర్రాపు సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వి.లక్ష్మి, జిల్లా కమిటి సభ్యులు జి.శ్రీనివాస్,మండల నాయకులు రాకోటి రాములు, ఆర్. కృష్ణవేణి, సారికి బంగారునాయుడు, పైడిపునాయుడు, సింహాద్రి, తంటిపాక రాము పాల్గొన్నారు.

నేడు 'గడపగడపకు మన ప్రభుత్వం'

మెరకముడిదాం: మండలంలోని భైరిపురం గ్రామంలో గురువారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించను న్నట్లు ఎంపీడీఓ ఎం.రత్నం బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పాల్గొని, ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించడంతో పాటు ప్రజల సమస్యలు తెలుసుకుంటారని పేర్కొన్నారు. మండల ప్రజాప్రతినిధులు, అన్ని శాఖ ల అధికారులు, సంబంధిత సచివాలయ సిబ్బంది హాజరుకావాలని కోరారు.